# ఏళ్ల కల నెరవేరింది

- రూ. 2కోట్ల 50లక్షలతో డబుల్ బీటీ రోడ్డు నిర్మాణం
- హర్షం వ్యక్తం చేస్తున్న సదాశివనగర్ గ్రామస్తులు


సదాశివనగర్ మండల కేంద్రంలో గతంలో ఉన్న రోడ్డు


సదాశివనగర్‌లో వేసిన డబుల్ బీటీ రోడ్డు

సదాశివనగర్(ఎల్లారెడ్డి):మండలకేంద్రంలో డబుల్ బీటీ రోడ్డు నిర్మాణంతో గత నలభై కల నెరవేరింది. ఈ డబుల్ బీటీ రోడ్డు నిర్మాణం కోసం గత కొన్ని సంవత్సరాలుగా ప్రజాప్రతినిధులకు,అధికారులకు గ్రామస్తులు విన్నవిస్తూ..వచ్చారు.గత బీఆర్‌ఎస్ ప్రభుత్వ హయాంలో బీటీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.ఎన్నికల కోడ్ రావడంతో పనులకు బ్రేక్ పడింది.మండల కేంద్రంలోని డబు ల్ బీటీ రోడ్డు నిర్మాణం కోసం మంజూరు చేసిన ఎ స్‌డీఎఫ్ నిధులు రూ.2కోట్ల 50లక్షలతో పనులు వెంటనే పూర్తి చేయాలని స్థానిక ,మండల కాంగ్రెస్ నాయకులు పలుమార్లు ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు దృష్టికి తీసుకెళ్లారు. విద్యుత్ స్తంభాల సమస్యను తొలగించడానికి ఎమ్మెల్యే స్వయంగా సొంత డబ్బులు కేటాయించి వాటిని తొలగించడంతో పనులకు మోక్షం లభించింది.గతంలో బీటీ అయినప్పటికి పూర్తిగా గుంతల మయంగా ఉండేది. రోడ్డుకు ఇరువైపుల ఉన్న వర్తక,వ్యాపారస్తులు,ప్రజలు రోడ్డు వెంబడి వచ్చే దుమ్ముతో చాలా ఇబ్బందులు పడ్డారు.

### తొలగనున్న సమస్య..

డబుల్ బీటీ రోడ్డు నిర్మాణ పనులు పూర్తి అయినప్పటికి అక్కడక్కడ డివైడర్ పనులు కావాల్సి ఉంది.అలాగే సెంట్రల్ లైటింగ్ పనులు చేయాల్సి ఉంది. ఈపనులను త్వరితగతిన పూర్తి చేయాలని మండల ప్రజలు కోరుతున్నారు.

### సమస్యను పరిష్కరించారు



డబుల్ బీటీ రోడ్డు నిర్మాణం కోసం స్థానిక నాయకులతో కలిసి ఎమ్మెల్యేకు విన్నవించడంతో వెంటనే సమస్యను పరిష్కరించారు. ఆ బీటీ రోడ్డు కేవలం సదాశివనగర్ గ్రామ ప్రజలకే కాకుండా ఆ దారి గుండా ఇతర గ్రామాలకు వెళ్లే ప్రజలకు కూడా ఎంతో ఉపయోగపడుతుంది. నిధుల అభివృద్ధికి కృషి చేసిన ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు.

–జూకంటి సంగారెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు,సదాశివనగర్

### ప్రజలు రుణపడి ఉంటారు



గత నలభై ఏళ్లుగా సదాశివనగర్ మండల కేంద్రంలోని రోడ్డును విస్తరణ చేపట్టి డబుల్ బీటీ రోడ్డుగా మార్చాలని వేడుకుంటున్నప్పటికి ఆ కల ఇప్పుడు నెరవేరింది. బీటీ రోడ్డు నిర్మాణం కోసం ప్రభుత్వం మంజూరు చేసిన నిధులే కాకుండా విద్యుత్ స్తంభాల తొలగించడం కోసం ఎమ్మెల్యే స్వయంగా సొంత డబ్బులను కేటాయించడం గర్వంగా ఉంది. కాంగ్రెస్ పార్టీకి మండల ప్రజలు రుణపడి ఉంటారు .

– బి.లింగాగౌడ్, సేవాదళ్ జిల్లా అధ్యక్షుడు

## క్లుప్తంగా

### ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని నిర్వహించాలి


ఎల్లారెడ్డిలో మాట్లాడుతున్న నాయకులు

ఎల్లారెడ్డి: ఎమ్మార్పీఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలని ఎమ్మార్పీఎస్ నాయకులు పద్మారావు అన్నారు. శుక్రవారం ఎల్లారెడ్డిలో ఆయన మాట్లాడుతు వచ్చే నెల 7న నిర్వహించే ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవ ఉత్సవాలను అందరి నాయకులతో కలిసి నిర్వహించాలన్నారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు తదితరులున్నారు.

### ఆవిర్భావ సభను విజయవంతం చేయాలి

సదాశివనగర్(ఎల్లారెడ్డి): వచ్చే నెల 7న ఎమ్మార్పీ ఎస్ ఆవిర్భావ సభను విజయవంతం చేయాలని మండల బాధ్యులు యాదగిరి ఒక ప్రకటనలో తెలిపారు. అన్ని గ్రామాల్లో ఎమ్మార్పీ ఎస్ కమిటీ ల ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

### దొడ్డి కొమురయ్య విగ్రహ ఏర్పాటుకు విరాళం


విరాళం అందజేస్తున్న చంద్రశేఖర్‌రెడ్డి

కామారెడ్డి టౌన్: జిల్లా కేంద్రంలో నూతనంగా ప్రతిష్ఠాపన చేస్తున్న దొడ్డి కొమురయ్య విగ్రహ ఏర్పాటుకు టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ రెడ్డి క్రవారం విరాళం అందజేశారు. కురుమ సంఘం జిల్లా అధ్యక్షుడు సంజీవ్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్‌కు రూ.70వేల చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ప్రణీత్, నాయకులు మహేశ్,దేవయ్య, మధు, సాయిలు, నాయకులు పాల్గొన్నారు.

### భవన నిర్మాణ కార్మికుల సంక్షేమానికి కృషి


మాట్లాడుతున్న కామల్ల ఐలన్న

కామారెడ్డి అర్బన్: భవన నిర్మాణ కార్మికుల సమస్యలు, సంక్షేమానికి కృషి చేస్తున్నామని భవన నిర్మాణ రంగ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కామల్ల ఐలన్న అన్నారు. శుక్రవారం స్థానిక అశోక్‌నగర్‌లోని బాపూజీ సుతారి సంఘం ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షుడు పయ్యావుల శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో కామల్ల ఐలన్న 'శ్రమ జీవన కెరటాలు' పుస్తకాన్ని ఆవిష్కరించి అనంతరం మాట్లాడారు. అనేక ఉద్యమాల ఫలితంగా 1996 సంవత్సరంలో భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ చట్టం వచ్చిందన్నారు. ప్రతి కార్మికుడు కార్మిక శాఖలో తమ పేరు నమోదు చేసుకుని సంక్షేమ ఫలితాలు పొందాలన్నారు. కార్యక్రమంలో సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉప్పు సాయికుమార్, ప్రచార కార్యదర్శి చల్ల శ్రీనివాస్, ఉమ్మడి జిల్లా ప్రతినిధులు సుబ్బారావు, సూర వెంకటయ్య, నారాయణ, రజాక్, శ్యామ్, గంగారాం, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

### వెల్లుట్ల పాఠశాలకు వాటర్‌ప్యూరిఫైర్ వితరణ



ఎల్లారెడ్డిరూరల్ : ఎల్లారెడ్డి మండలంలోని వెల్లుట్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు రంగారెడ్డి జిల్లాలో సబ్‌రిజిస్ట్రార్‌గా విధులను నిర్వర్తిస్తున్న రవీందర్‌నాయక్ రూ.30 వేల విలువ గల వాటర్ ప్యూరిఫైర్, మార్చ్‌ఫాస్ట్ బ్యాండ్ సెట్, స్పీచ్ స్టాండ్‌లను బహూకరించారు. తన చిన్ననాటి మిత్రుడు సుధీర్ తనతో మాట్లాడి పాఠశాలకు ఏదైనా బహూకరించాలని కోరడంతో విద్యార్థుల సౌకర్యార్థం వాటర్ ప్యూరిఫైర్, బ్యాండ్‌సెట్, స్పీచ్ స్టాండ్‌లను అందించారు. భవిష్యత్తులో పాఠశాలకు మరింత సేవ చేస్తానని అన్నారు. అనంతరం దాతను పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్‌రావు శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు సుధీర్, నరేష్, పాఠశాల కమిటీ చైర్‌పర్సన్ భాగ్యలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

### దంచికొట్టిన వాన

నిజాంసాగర్(జుక్కల్):మహమ్మద్ నగర్, నిజాంసాగర్ మండల కేంద్రాలతో పాటు ఆయా గ్రామాల్లో శుక్రవారం సాయంత్రం భారీ వర్షం కురిసింది. ఉరుములు, మెరుపులతో కుండపోత వర్షం కురవడంతో రైతులు హర్షం వ్యక్తం చేశారు. వర్షం దంచికొట్టడంతో వాగులు, ఒర్రెలు వరద నీటితో ప్రవహించాయి.

## విద్యార్థులకు సౌకర్యాలు కల్పిస్తాం


ఉగ్రవాయి ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యార్థితో అక్షరభ్యాసం చేయిస్తున్న ఎమ్మెల్యే

- ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి
- పలు చోట్ల సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమాలు


మోతె తండాలో ..

కామారెడ్డి రూరల్:ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తామని కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి అన్నారు. కామారెడ్డి మండలం ఉగ్రవాయి గ్రామ ప్రాథమికోన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు.ప్రభుత్వ ఉపాధ్యాయులు,గ్రామ పెద్దలు,అధికారులు అందరూ కలిసి విద్యార్థులకు సమస్యలు రాకుండా చూస్తామన్నారు. పాఠశాల ఆవరణలో మౌలిక సదుపాయాలైన తాగునీరు,మూత్రశాలలు,మరుగుదొడ్ల విషయంలో సౌకర్యాల కల్పనకు కృషి చేస్తానన్నారు. ప్ర భుత్వ పాఠశాలలో అక్షర అభ్యాసం కార్యక్రమం పె ట్టడం సంతోషమన్నారు.తల్లిదండ్రులు పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పడానికి ముందుకు రా వాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో గ్రామస్తులు, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు. అలాగే కామారెడ్డి మున్సిపల్ పరిధిలోని సరంపల్లి ప్రాథమిక పాఠశాలలో సామూహిక అక్షర అభ్యాస కార్యక్రమాన్ని నిర్వహించారు. పాఠశాలలో నూతనంగా ఒకటవ తరగతిలో అడ్మిషన్ పొందిన విద్యార్థులకు స్థానిక నాయకులు అక్షర అభ్యాసం చేయించారు.

లింగంపేట/నాగిరెడ్డిపేట/నిజాంసాగర్/రాజంపేట : లింగంపేట,నాగిరెడ్డిపేట,రాజంపేట ఉమ్మడి నిజాంసాగర్ మండలాల్లో ఆయా గ్రామాల ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల్లో చిన్నారులకు ఉపాధ్యాయులు సామూహిక అక్షరాభ్యాసం చేశారు. ప్రభుత్వ పాఠశాలలో ఒకటో తరగతిలో కొత్తగా చేరిన విద్యార్థులకు పాఠశాల ఆవరణలో అక్షరాభ్యాసం చేశారు. సరస్వతి మాతకు ప్రత్యేక పూజలు చేసి చిన్నారులకు అక్షర శ్రీకారం చేయించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఉన్నారు.

## ఘనంగా 'అమ్మకు అక్షరాభ్యాసం'


లింగంపేట జీపీలో పలకలతో మహిళలు


పలకలను అందిస్తున్న ఎంపీడీవో సూర్యకాంత్


పుల్కల్‌లో అవగాహన కల్పిస్తున్న అధికారులు

సదాశివనగర్/పెద్దకొడప్‌గల్/లింగంపేట/రాజంపేట /బిచ్కుంద/నస్రుల్లాబాద్/దోమకొండ: జిల్లా వ్యాప్తంగా పలు చోట్ల శుక్రవారం అమ్మకు అక్షరాభ్యాసం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. సదాశివనగర్ సమాఖ్య కార్యాలయంలో ఏపీఎం రాజిరెడ్డి సంఘ సభ్యులకు పలకల, బలపం ఇచ్చి అక్షరాలు రాసి దిద్దించారు. పెద్దకొడప్ గల్ ఐకేపీ కార్యాలయంలో ఎంపీడీవో లక్ష్మికాంత్ రెడ్డి, లింగంపేట జీపీ కార్యాలయంలో ఎంపీడీవో నరేశ్, బిచ్కుంద మండలం పుల్కల్ గ్రామంలో ఎంపీడీవో గోపాల్, నస్రుల్లాబాద్ మహిళా శక్తి భవనంలో ఎంపీడీవో సూర్యకాంత్ లు అమ్మకు అక్షరాభ్యాసం కార్యక్రమాన్ని ప్రారంభించారు. దోమకొండ మండల కేంద్రంలో అమ్మకు అక్షరాభ్యాసం కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి జ్యోతి పాల్గొన్నారు. రాజంపేట మండలం ఆర్గొండ గ్రామంలోని మహిళ సంఘ సభ్యులకు అమ్మకు అక్షరాభ్యాసం కార్యక్రమం నిర్వహించినట్లు ఐకేపీ ఏపీఎం సాయిలు తెలిపారు. ఈకార్యక్రమంలో ఐకేపీ ఏపీఎంలు, ఆయా గ్రామాల జీపీ కార్యదర్శులు, సీసీలు మహిళా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

### పీసీసీ అధ్యక్షుడిని కలిసిన ఇంద్రకరణ్‌రెడ్డి


మహేశ్‌కుమార్‌గౌడ్‌కు పుష్పగుచ్ఛం అందిస్తున్న ఇంద్రకరణ్‌రెడ్డి

భిక్కనూరు: పీసీసీ ప్రధాన కార్యదర్శిగా నియమితులైన భిక్కనూరు మండలం రామేశ్వర్‌పల్లి గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నేత బద్దం ఇంద్రకరణ్‌రెడ్డి శుక్రవారం హైదరాబాద్‌లో పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్‌ను కలిసి తన నియామకానికి కృషి చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ అభివృద్ధి కోసం మరింత కృషి చేయాలని పీసీసీ అధ్యక్షుడు సూచించారు. ఆయన వెంట బల్యాల సుదర్శన్ తదితరులున్నారు.

### ఇందిరమ్మ మోడల్ హౌస్ నిర్మాణ పనులు ప్రారంభం


పనులు ప్రారంభిస్తున్న ఎంపీడీవో రఘురాం

రాజంపేట : రాజంపేట మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం పరిధిలో శుక్రవారం ఇందిరమ్మ మోడల్ హౌస్ నిర్మాణ పనులు ప్రారంభించినట్లు మండల ఎంపీడీవో రఘురాం తెలిపారు. రెండు నెలల్లో ఇందిరమ్మ మోడల్ హౌస్ పనులు పూర్తి అయ్యేలా చూస్తామన్నారు. జీపీ సిబ్బంది ఉన్నారు.

### ఘనంగా మైతాబ్ షావాలీ దర్గా ఉత్సవాలు


దర్గాలో ప్రార్థనలు చేస్తున్న నాయకులు

ఎల్లారెడ్డిరూరల్ : పట్టణ శివారులో గల మైతాబ్ షావాలీ దర్గా ఉత్సవాలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. దర్గాలో సమర్పించే గంధాన్ని పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయంలో ప్రత్యేకంగా నమాజు చేసి ఊరేగింపుగా తీసుకెళ్లి దర్గాలో సమర్పించారు. కార్యక్రమంలో మైనారిటీ నాయకులు గయాజుద్దీన్, గిర్దావార్ శ్రీనివాస్ తదితరులున్నారు.

## నేటి చిత్రం


రక్షణ గోడలు లేక ప్రమాదకరంగా ఉన్న పటేల్ చెరువు రోడ్డు

### ప్రమాదకరంగా పటేల్ చెరువు రోడ్డు

రామారెడ్డి : మండల కేంద్రంలోని రామారెడ్డి నుంచి సదాశివనగర్ నేషనల్ హైవే –44 కలిపే రామారెడ్డి శివారులోని పటేల్ చెరువు రోడ్డు కట్టపై ఇరువైపులా రక్షణ గోడలు లేకపోవడంతో ప్రమాదాలు జరుగుతున్నాయి. కొత్తగా రోడ్డు వేయడంతో గతంలో వేగంగా వచ్చిన కారు పటేల్ చెరువులోకి దూసుకెళ్లింది.అక్కడే ఉన్న రైతుల వెంటనే స్పందించడంతో ప్రాణనష్టం జరగలేదు. అధికారులు స్పందించి ఇరువైపులా రక్షణగోడలు ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు. – ల్యాగల మైపాల్, రామారెడ్డి

**మాకు ఫొటో పంపండి**

మీ ప్రాంతంలో నెలకొన్న సమస్యను, ఫొటోను మాకు వాట్సాప్‌లో పంపించండి. ప్రచురించి అధికారుల దృష్టికి తీసుకెళ్తాము. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాము.

కామారెడ్డి : 94942 60200
ఎల్లారెడ్డి : 97053 46576
బాన్సువాడ : 94402 11363
జుక్కల్ : 97053 46578

## పారిశుధ్య పనులను పకడ్బందీగా నిర్వహించాలి


లింగంపల్లికలాన్‌లో మురికాలువను పరిశీలిస్తున్న డీఎల్‌పీవో సురేందర్

నాగిరెడ్డిపేట(ఎల్లారెడ్డి) : వర్షాకాలం ప్రారంభమైన నేపథ్యంలో గ్రామంలో క్రమంతప్పకుండా పారిశుధ్య పనులను పకడ్బందీగా నిర్వహించాలని ఎల్లారెడ్డి డీఎల్‌పీవో సురేందర్ సూచించారు. మండలంలోని లింగంపల్లికలాన్ గ్రామాన్ని శుక్రవారం ఆయన ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ కార్యాలయంలోని పలురికార్డులను ఆయన తనిఖీ చేశారు. దీంతోపాటు గ్రామంలోని పలువీధులను, రోడ్లను, మురికికాలువలను ఆయన పరిశీలించారు. గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో నిర్వహించిన సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఆయనవెంట పంచాయతీ కార్యదర్శి వనజ ఉన్నారు.

### సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకోవాలి

బాన్సువాడ రూరల్/లింగంపేట/రాజంపేట/దోమకొండ : వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ప్రజలు ముందస్తు నివారణ చర్యలు తీసుకోవాలని బాన్సువాడ మండలం హన్మాజీపేట్ పంచాయతీ కార్యదర్శి రాజేశ్ అన్నారు. శుక్రవారం వైద్య ఆరోగ్య సిబ్బందితో కలిసి పలు కాలనీల్లో ప్రజలకు సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించారు. లింగంపేట మండలం ఆయా గ్రామాల్లో వర్షం నీరు నిల్వ ఉండకుండా చూడాలని ఎంపీవో మలహరి సూచించారు. మండలంలోని పలు గ్రామాల్లో డ్రై డే కార్యక్రమం నిర్వహించారు. రాజంపేటలో ప్రజలకు పరిసరాల, వ్యక్తిగత పరిశుభ్రత, వర్షాకాలం సీజన్ వ్యాధులపై రాజంపేట పీహెచ్‌సీ హెల్త్ సూపర్ వైజర్ మహమ్మద్ మంజూర్ అవగాహన కల్పించారు.ఈకార్యక్రమంలో ఆరోగ్య, ఆశ కార్యకర్తలు ఉన్నారు. దోమకొండ గ్రామ పంచాయతీ పరిధిలో చేపట్టిన పారిశుధ్య పనులను ఎంపీడీవో ప్రవీణ్ కుమార్ శుక్రవారం పరిశీలించారు. అంగన్‌వాడీ సెంటర్‌ను పరిశీలించి విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని నిర్వహకులకు సూచించారు.

## తడి, పొడి చెత్తను వేర్వేరుగా ఉంచాలి


ఎల్లారెడ్డిలో ప్రతిజ్ఞ చేయిస్తున్న మున్సిపల్ కమిషనర్

ఎల్లారెడ్డి: తడి, పొడి చెత్తలను వేర్వేరుగా ఉంచాలని మున్సిపల్ కమిషనర్ మహేష్‌కుమార్ అన్నారు. శుక్రవారం ఎల్లారెడ్డి పట్టణంలోని 7,12వ వార్డులలో తడి,పొడి చెత్తపై కాలనీ వాసులకు మున్సిపల్ కమిషనర్ అవగాహన కల్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడారు. ఇంటితో పాటు చుట్టు పక్కల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు.పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు వినోద్‌గౌడ్, ఏఎస్‌ఎంలు, సిబ్బంది తదితరులున్నారు.

## ఆధ్యాత్మికం

### భక్తి శ్రద్ధలతో శ్రీలక్ష్మీగణపతి ఆలయ వార్షికోత్సవం


పూజలు చేస్తున్న భక్తులు

కామారెడ్డి అర్బన్: స్థానిక కొత్త బస్టాండ్ శ్రీలక్ష్మీ గణపతి ఆలయం 16వ వార్షికోత్సవాలు శుక్రవారం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. లక్ష్మీగణపతికి పంచామృతంలో అభిషేకం, అలంకరణ, విశేష పూజలు చేశారు. కార్యక్రమంలో ధర్మకర్తలు రాజన్నగారి లక్ష్మి, పద్మ, అండాలు, శ్రీకాంత్, తోకల రమ, డి.మోహన్, సమ్మయ్య, నీల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

**నేడు సంకటహర చతుర్థి ఉత్సవం**

సంకట హర చతుర్థి సందర్భంగా స్థానిక పడమర హౌసింగ్ బోర్డు కాలనీలోని శ్రీసంకష్టహర గణేడునికి శనివారం సుప్రభాత సేవ, తదితర విశేష పూజలుంటాయని వేదపండితులు జి.ఆంజనేయ శర్మ తెలిపారు. భక్తులు పెద్దఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

**శబరిమాత ఆశ్రమంలో ప్రత్యేక పూజలు**

తాడ్వాయి(ఎల్లారెడ్డి): మండల కేంద్రంలోని శబరి మాత ఆశ్రమంలో శుక్రవారం ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా శబరిమాత దివ్యసమాధి వద్ద ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయం ఆవరణలో పల్లకీ సేవ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బాపురావు, సిద్దిరాములు, నారాయణరెడ్డి, గణేష్, గంగారాం తదితరులు పాల్గొన్నారు.

**సరస్వతి ఆలయంలో ..**

కామారెడ్డి రూరల్: కామారెడ్డి మున్సిపల్ పరిధిలోని ఇల్చిపూర్ గ్రామ శివారులోని కొలువుదీరిన శ్రీ సరస్వతి మాత ఆలయంలో శుక్రవారం సందర్భంగా ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకుడు దత్తాద్రిశర్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. కుంకుమ అర్చనలు నిర్వహించారు. చిన్నారులకు అక్షరభ్యాసం చేయించారు. కార్యక్రమంలో ఆలయ నిర్మాణ దాత పార్శి విఠల్ పటేల్, రామకోటి జప లిఖిత ప్రచారకుడు కృష్ణానందస్వామి, కోలల సిద్దాగౌడ్, రొండ్ల నారాయణరెడ్డి, మహేష్, భక్తులు పాల్గొన్నారు.

## వాచ్‌మన్ పోస్టు భర్తీకి దరఖాస్తు చేసుకోవాలి

కామారెడ్డి టౌన్: జిల్లా కేంద్రంలోని అర్బన్ రెసిడెన్షియల్ స్కూల్(యూఆర్‌ఎస్)లో ఖాళీగా ఉన్న డే వాచ్‌మన్ ఒప్పంద ప్రాతిపదిక పని చేయడానికి ఆసక్తిగల పురుష అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని డీఈవో ఎస్.రాజు శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈనెల 17వ తేదీ సాయంత్రం 5 గంటలోపు హరిజనవాడలోని బస్తీ దవాఖాన పక్కన యూఆర్‌ఎస్‌లో సమర్పించాలని తెలిపారు.

## సంక్షిప్తం

### నేటి రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేయాలి

బాన్సువాడ రూరల్: ప్రపంచ రక్తదాతల దినోత్సవం సందర్భంగా శనివారం బాన్సువాడలోని బ్లడ్‌బ్యాంకులో రక్తదాన శిబిరం ఏర్పాటు చేసినట్లు బాన్సువాడ రెడ్‌క్రాస్ చైర్మన్ కే.శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. రక్తదానం చేయాలనే ఆసక్తి ఉన్నవారు బ్లడ్‌బ్యాంకులో సంప్రదించాలన్నారు. రక్తదానం చేసిన వారందరికి ప్రశంసా పత్రాలు అందజేయడం జరుగుతుందన్నారు.

**నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం**

బీబీపేట: మండలంలోని చుట్టూ పక్కల గ్రామాలతో పాటు దోమకొండ మండలంలోని గ్రామాలకు శనివారం ఉదయం 8:30 నుంచి 10 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని విద్యుత్ శాఖ ఏడీఈ సుదర్శన్‌రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యుత్ వైర్ల కింద ఉన్న చెట్ల కొమ్మలతో పాటు తదితర మరమ్మతుల నిమిత్తం విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని, వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

### ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి భూమిపూజ





నిజాంసాగర్(జుక్కల్): మండల కేంద్రంలోని బంజపల్లి జీపీలో శుక్రవారం ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి పంచాయతీ కార్యదర్శి భీంరావు భూమిపూజ నిర్వహించారు. గ్రామ పంచాయతీలో ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలను లబ్ధిదారులకు అందించారు. ఇళ్ల నిర్మాణానికి ముందుకు వచ్చిన లబ్ధిదారుల ఇళ్లకు మార్కింగ్ ఇచ్చి నిర్మాణాలకు శ్రీకారం చుట్టారు. కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు.

**సీసీ రోడ్డు పనులు ప్రారంభం**

ఎల్లారెడ్డి: మున్సిపాలిటీ పరిధిలోని 4వ వార్డులో గల ఒడ్డెర కాలనీలో కాంగ్రెస్ నాయకులు శుక్రవారం సీసీ రోడ్డు పనులను ప్రారంభించారు. కాలనీలో సీసీ రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేసిన ఎమ్మెల్యే మదన్‌మోహన్ రావుకు కాలనీ వాసులు కృతజ్ఞతలు తెలిపారు. రోడ్డు పనులు నాణ్యతగా చేయాలని కాంట్రాక్టర్‌కు కాంగ్రెస్ నాయకులు సూచించారు.

**ఎల్లారెడ్డి మున్సిపాలిటీ 7వ వార్డు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా మహేశ్**



ఎల్లారెడ్డిరూరల్: ఎల్లారెడ్డి మున్సిపాలిటీ పరిధిలోని 7వ వార్డు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా మహేశ్‌ను ఎన్నుకున్నట్లు కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు వినోద్‌గౌడ్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎమ్మెల్యే మదన్‌మోహన్‌రావు సూచనల మేరకు మహేశ్‌ను పార్టీ అధ్యక్షుడిగా ఎన్నుకున్నామన్నారు.